

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER



ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం, జూలై 22, 2024 పేజీలు : 4 వెల : 3






# ప్రతి రైతుకు సాయం

ఆదివారం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

- పెదవాగు ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి తుమ్మల
- బాధిత గ్రామాల్లో సహాయక చర్యలు
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- ఆదుకుంటామని అన్నదాతలకు భరోసా

3







## భక్తిశ్రద్ధలతో 'గురు పౌర్ణమి'

### భక్తులతో కిటకిటలాడిన సాయిబాబా ఆలయాలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో అన్నదానాలు నిర్వహించారు. —వివరాలు లోపలి పేజీల్లో..

## బోనాల సంబురం



—వివరాలు లోపలి పేజీల్లో..



## పాలేరుకు చేరిన సాగర్ జలాలు



**కూసుమంచి, జులై21 (తెలంగాణ కెరటం) :** నాగార్జునసాగర్ జలాలు శనివారం సాయంత్రం పాలేరు రిజర్వాయర్ కు చేరాయి. జిల్లాలో తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి సాగర్ జలాలను విడుదల చేశారు. ఎడమకాల్వకు 5వేల క్యూసె క్కుల నీరు విడుదల చేయగా పాలేరు రజర్వాయర్ కు చేరు కున్నాయి. ప్రస్తుతం 300 క్యూసెక్కుల నీరు జలాశయం లోకి చేరుతున్నాయని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. నాయకన్ గూడెం వద్ద సాగర్ జలాలను జలనవరుల శాఖ అధికారులు పరిశీలించారు.

## మారుమూల గ్రామంలో వైద్య శిబిరం

**గూడూరు, జూలై 21,(తెలంగాణ కెరటం) :** మండల కేంద్రంలోని అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గల మారుమూల గ్రామమైన నేలవంచ లో డాక్టర్ బి యమునా ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనైనది. ఈ వైద్య శిబిరంలో 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహిచారు వీరిలో పదిమందికి మలేరియా డెంగ్యూ ఆర్ డి టి టెస్టులు చేసి వాళ్లకు రిపోర్టు ఇవ్వడం జరిగింది. మరియు వీరి సిరం కలెక్షన్ చేసి టీ హబ్ కు పంపించారు దగ్గు జలుబులు వంటి చిన్న చిన్న జబ్బులతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. క్యాంప్ అనంతరం డాక్టర్ బి యమునా వారి యొక్క వైద్య సిబ్బందితో కలిసి వర్షమును సహితం లెక్కచేయకుండా ఆ గ్రామంలో ఉన్న 64 ఇండ్లను సందర్శించి ఇళ్లలో ఉన్నటువంటి నీటి నిల్వలను తొలగించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాలను రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో మట్టేవాడ పల్లె దావకాన డాక్టర్ నరేష్, హెల్త్ అసి స్టెంట్ సర్దార్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలుపాల్గొన్నారు.



# ‘డబుల్’ నివాసాల్లో సీతకష్టాలు..

## కూసుమంచి గ్రామంలో డబుల్ బెడ్రూం వాసుల నరకయాతన



**కూసుమంచి, జులై21 (తెలంగాణకెరటం) :** కూసుమంచి పంచాయతీ పరిధిలోని సోనియా నగర్ వద్ద గల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను భారతీయ జనతాపార్టీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో కాలనీ వాసులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారనే వాస్తవాలను వారు వెల్లడించారు. కాలనీలో రోడ్లు మొత్తం బురదమయంగా ఉన్నాయని, నీరు నిలిచి కంపు కొడుతున్నాయని, అధికారులు కానీ, పంచాయతీ సిబ్బంది కాని కనీసం కన్నెత్తి చూసిన పాపాన పోవడంలేదని కాలనీ వాసులు నాయకులతో మొరపెట్టుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ప్రాంతం, ఎక్కడో చిట్టడివి చివరి ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ లేదంటే ఏమో అనుకోవచ్చు. కూసుమంచి పట్టణ కేంద్రానికి కూత వేటు దూరంలో స్వయాన గృహా నిర్మాణ శాఖ మంత్రి నియోజకవర్గం క్యాంప్ ఆఫీస్ కు అమడ దూరంలో ఉన్న ప్రాంతం ఇలా ఉన్నది అంటే నమ్మశక్యంగా లేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా యే అధికారి కన్నెత్తి చూడలేదు అంటే అతిశయోక్తి కాదన్నారు. నిరుపేదలను గుర్తించి నివాసాలు కేటాయిస్తే ఇక్కడ సీత కష్టాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. పంచాయితి పారిశుధ్య సిబ్బంది కూడ ఇంతవరకు అటువైపునకు రాకపోవడం దయనీయమన్నారు. గ్రామంలోని నిరుపేదలను గుర్తించి ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసముంటున్న వారికి గ్రామంతో సంబంధం లేకుండా, వసతులు కల్పించకుండా వివక్ష చూపించడం పట్ల కారణం తెలియడంలేదన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కాలనీ వాసులు దయనీయ జీవితం గడుపుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారుల కాలనీలో మౌళిక వసతులు కల్పించేందుకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డెంపూడి నరేష్, యువజన మోర్చ మండల అధ్యక్షులు మంద చంద్రశేఖర్ గౌడ్, పార్టీ నాయకులు శంకర్ నాయక్, బద్దం వెంకట్ రెడ్డి, దుర్గారావు, గుండా విజయ్ పాల్ రెడ్డి, పిట్టల వేణు, తదితరులు పాల్గొన్నారు.

దయనీయ స్థితిలో కాలం గడుపుతున్న వైనం

గతంలో పట్టించుకోని పాలకవర్గం..

ఇప్పడు పట్టించుకోని అధికార వర్గం

మురుగు కంపుతో సహవాసం..

కనీసం బ్లీచింగ్ కూడా చల్లించని పంచాయతీ కార్యదర్శి

బిక్కుబిక్కుమంటూ బతుకీడుస్తున్న కాలనీ వాసులు

బీజేపీ నాయకుల క్షేత్రపరిశీలనతో వాస్తవాలు వెలుగులోకి..





# వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జులై21 (తెలంగాణ కెరటం):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పిఓ రాహుల్ తో కలిసి ఆదివారం అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ మరియు పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం మరియు తర్వాత తీసుకో వలసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారు అని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు. ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా ఆర్డీఓ కొత్తగూడెం మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఈరోజు సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నష్టపోయిన రైతులు అందరికీ సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పూర్తి నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తే అట్టి నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్ట వశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరదకు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తా మని మంత్రి తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్పీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు..





**ఖమ్మంబ్యూరో, జులై21 (తెలంగాణకెరటం) :** స్థానిక పంపింగ్ వెల్ రోడ్డులోని ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెద్ద ఎత్తున బోనాల పండుగను నిర్వహించినారు 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు పెద్దమ్మ తల్లి దర్శనాన్ని నిమిత్తం బోనాలను అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ పెద్దమ్మ దీవెనలు ప్రజలందరికీ అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అదేవిధంగా శ్రీ పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా జరుపుకుంటున్న అందుకు ఆలయ కమిటీ వారిచే నిర్ణయించబడింది కావున భక్తులు ఎవరు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరం కూడా అమ్మవారికి ఆషాడ బోనాల పండుగ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని బోనాలను సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆగ్రహం పొందాలని ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ వాళ్ళు తెలియజేసినారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమల గారు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. కార్యక్రమంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ శాశ్వత చైర్మన్ బొల్లం సోమయ్య యాదవ్, అధ్యక్షులు బొమ్మ దేవర పిచ్చయ్య, అధ్యక్షులు పుణ్యబోయిన శ్రవణ్, కుమార్ ప్రధాన కార్యదర్శి బండి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు సారిక రాము, కోశాధికారి ముక్కాల రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరు సురేష్, సహాయ కార్యదర్శి అంకతి పాపారావు, గౌరవ సలహాదారులు రుద్ర గాని ఉపేందర్, సారిక పాపారావు, దేవరగట్ల విష్ణుమూర్తి, కోయిల వీరభద్రం, బలం వెంకయ్య, ప్రచార కార్యదర్శి గుడిసి రాంబాబు, బొడ్ల రాజేష్, ముదిగొండ సైదులు, జంగం రమేష్, ఉప్పులపల్లి ఆనంద్, కర్రి బ్రహ్మజీ, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, మల్లెల అప్పారావు, దేవరగట్ల చిన్న రామారావు, అంగోతు పంతులు, బొల్లం వెంకన్న, బైరబోయిన వెంకటేష్, నూకల వెంకటరమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జులై21 (తెలంగాణ కెరటం):** జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 22.07.24 సాయంత్రం 06:51గం నీటి ప్రవాహం 43 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

### యదావిధిగా ప్రజావాణి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జులై21 (తెలంగాణ కెరటం):** 22 జూలై వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

### అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు: ఎస్పీ రోహిత్

**భద్రాద్రి జిల్లా ప్రతినిధి, జులై21 (తెలంగాణ కెరటం):** అధికంగా ప్రవహించే వాగులు, వంకలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు జిల్లాలో భారీ వర్షాల కారణంగా



వాగులు, వంకలు, నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్దకు సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నించి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు.సరదాల కోసం పిల్లలు,యువకులు ఫోటోల కోసం,ఈతలు కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

## ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న బాబా వారి స్వర్ణ కిరీటం

**భద్రాచలం, జులై21 (తెలంగాణ కెరటం):** భద్రాచలం పట్టణంలోని కాలేజ్ సెంటర్లో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవ గా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం 5 నిమిషాలకే మేలుకొలుపు సేవ అనంతరం బాబా వారికి పాలాభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరించి భక్తులందరికీ దర్శన అవకాశాన్ని కల్పించారు. అనంతరం బాబా దర్శనానికి వచ్చిన భక్తులందరికీ సహస్రనామం గోత్రనామ పూజ నిర్వించిన ఆలయచకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. గురు పౌర్ణమి సందర్భంగా బాబా ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు.5 వసంతాలు పూర్తి చేసుకున్న స్వర్ణ కిరీటం20 18 లో అప్పటి బాబా ఆలయ అధ్యక్షులు మాగంటి సూర్యం ఆధ్వర్యంలో భక్తుల భాగస్వామ్యంతో సాయిబాబా వారికి స్వర్ణ కిరీటాని చేయించాలని నిర్ణయం తీసుకొని బాబా వారి భక్తులు అందరి సహాయ సహకారాలతో బాబా వారికి స్వర్ణ కిరీటాన్ని



తయారు చేపించగా ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యం గారి అభ్యర్థన మేరకు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం బాబాలయానికి విచ్చేసి స్వయంగా తన చేతులతో బాబా వారికి కిరీటాన్ని అలంకరింపజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రత్యేక ఆధ్యాత్మికత ప్రాధాన్యతను సంతరించుకున్న కిరీట ధారణ మహోత్సవ కార్యక్రమానికి భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కిరీట ధారణ మహోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. స్వర్ణ కిరీటంతో పాటు బాబా వారికి స్వర్ణ హారాన్ని కూడా భక్తుల భాగస్వామ్యంతోనే తయారు చేయించగా ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన బాబా వారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినటువంటి స్వర్ణ కిరీటాన్ని స్వర్ణమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి సతీష్ బాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్ గా 'మువ్వా'

## అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఇల్లెందు, జులై21 (తెలంగాణ కెరటం):** తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జిల్లా కు చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబును ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు అభినందించారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక అభినంద న కార్యక్రమంలో పాల్గొనడానికి కామేపల్లి మండలం నుండి దాదాపు వందమందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు వాహనాలలో వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఏ పార్టీ లో వున్నా క్రమశిక్షణ గల కార్యకర్తలా పని చేసేవారని, కొనియాడారు. మువ్వా విజయబాబు కు చైర్మన్ పదవి రావడానికి సహకరించి, బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్, పులిగండ్ల మాధవరావు, తోటకూరి శివయ్య,కొమ్మి నేపల్లి మాజీ సర్పంచ్ బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, చల్లా రామకృష్ణ బండి ఉపేందర్, బద్దల శేఖర్, బండి లక్ష్మీ నర్సు, జలగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు